





ఆదివారం 4-1-2026 పేజీలు:6

# ముప్పిరెడ్డిపల్లి, ఊర చెరువు పై స్పందించిన ఇరిగేషన్ అధికారులు

- ఇరిగేషన్ ఏ ఈ విజయ్ డిఇ శ్రీకాంత్, తాసిల్దార్ ఆంజనేయులు
- ప్రజా జ్యోతి శనివారం కథనానికి స్పందించిన ఇరిగేషన్ అధికారులు
- ఇరిగేషన్ అధికారుల ఆదేశాల మేరకు గేటును కూల్చివేసిన పరిశ్రమ యజమాన్యం
- మరోసారి ఆందోళన.... అధికారుల వినతి పత్రం ఇచ్చిన గ్రామస్థులు...

**మనోహరాబాద్, జనవరి 03( ప్రజా జ్యోతి )** మండలంలోని ముప్పిరెడ్డిపల్లి,గ్రామ చెరువు కబ్జాకు గురై వారం రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్లక్షం వహించడంపై గ్రామస్థులు శుక్రవారం మరోసారి ఆందోళనకు దిగారు. పరిశ్రమ యజమానులతో గ్రామ చెరువు ఎలా కబ్జా చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పరిశ్రమ సిబ్బందితో వాగ్విధానికి దిగారు. ఎప్టీలో లో గేటు పెట్టీ రైతులు పాడి పశువులకు మత్స్యకారులకు ఇబ్బందికి గురి చేస్తున్న పరిశ్రమపై మండిపడ్డారు. పరిశ్రమ యజమానులతో వాగ్విధానికి దిగి ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు డీఈ శ్రీకాంత్ యజమానితో ఫోన్ లో మాట్లాడి మీకు ఎటువంటి అనుమతులు లేవు గ్రామానికి సంబధించిన చెరువులోకి వెళ్లకుండా గేట్ ఏర్పాటు చేసే అధికారం లేదని హెచ్చరించారు. పరిశ్రమ దగ్గరికి చేరుకున్న ఏఈ విజయ్ ఆర్ఐ దీక్షిత్ గేట్ తీసేయాలని పరిశ్రమ వారికి సూచించారు.వెంటనే గేటు ను తోలగించాలని హెచ్చరించారు.

**అధికారులను గ్రామస్తులను పట్టుకొని పరిశ్రమ యాజమాన్యం...**

అధికారులు నోటీసులు ఇచ్చిన గ్రామస్థులు రైతులు వచ్చి ఆందోళన చేసిన మా ఇష్టనూసారంగ వ్యవహరిస్తాం మేము చెరువుకు అడ్డుగా వేసిన గేట్ ను తియ్యంటూ పరిశ్రమ సిబ్బంది ప్రవర్తన పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. డీఈ శ్రీకాంత్ ఫోన్ లో వారిని హెచ్చరించడంతో శనివారం ఉదయం తీసేస్తామని పరిశ్రమ వారు అనడంతో గ్రామస్థులు అక్కడి నుండి వెళ్లిపోయారు.అనంతరం గ్రామ చెరువును రక్షించాలని స్థానిక ఎమ్మార్వో ఆంజనేయులు కి వినతి పత్రం అందజేశారు. సర్పంచి రాజనర్సింహ వార్డు సభ్యులు సాదు సత్యనారాయణ, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...

- నేటి బాలలే రేపటి పౌరులు సావిత్రిబాయి పూలే ఆదర్శం
- కొండాపూర్ ప్రైమరీ స్కూల్లో జయంతి వేడుకలు
- విద్యార్థులకు సావిత్రిబాయి పూలే చేసిన అంశాలపై ప్రధానోపాధ్యాయుడు తో పాటు సాయిరాం వివరించారు

**మనోహరాబాద్, జనవరి 03 ( ప్రజా జ్యోతి)** మండలంలోని కొండాపూర్ గ్రామంలో ప్రైమరీ పాఠశాలలో శనివారం, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయంతో పాటు నూకల సాయిరాం, పాల్గొన్నారు. సాయిరాం మాట్లాడుతూ దేశానికి మొట్టమొదటి మహిళగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలను గుర్తించారు. సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ప్రధానోపాధ్యాయురాలు కావడంతో దేశానికే గర్వకారమని సాయిరాం కొనియాడారు ఇలాంటి మహనీయులను ఎప్పుడు విద్యార్థులకు గుర్తించుండట్లాగా గొప్పతనం సూచించాలని విద్యార్థులు. సావిత్రిబాయి పూలే గొప్పతనం తెలుసుకొని విద్యార్థులకు ఎంతో ఆదర్శంగా నిలిచిన సావిత్రిబాయి పూలేను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాస్కర్, శ్రీకాంత్, చింతల బాబు, కాల్ మీ బాలమణి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా భవానిమాత యజ్ఞం

**జహీరాబాద్, జనవరి 3(ప్రజా జ్యోతి న్యూస్ ):** లోకకల్యాణార్థం జహీరాబాద్ పట్టణంలోని హొతి (కె ) శివారులోని సత్వార్ గుండెరావు జామతోటలో వెలసిన శ్రీ భవాని మాత, మహేశ్వరి మాత ఆలయంలో శనివారం నాడు కుడుంబల్ ఆయి సంకల్పించిన భవాని మాత మహాయజ్ఞం అత్యంత శోభాయ మానంగా జరిగింది. పుష్య మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్థానిక వేదబ్రాహ్మ ణోత్తములు శ్రీ వేణు భట్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ మహా యజ్ఞం జరిగింది. ఆలయ పూజారి శ్రీమంత్, జగదాంబలతో వేద మంత్ర ఉచ్చారణలతో యజ్ఞ క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ మహా యజ్ఞ క్రతువులో శివాజీ జాదవ్, స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్, అప్పం ప్రభు, దార మధు, ఎన్నం రఘు, బెజగం సత్యనారాయణ, హరిపాల్, లక్ష్మయ్య, నాగరాజ్, సంతోష్, నర్సింహారెడ్డి, తాండూర్ హరి, మెదక్ సుధాకర్, మాణిక్యం, మల్లేష్లతో పాటు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సావిత్రి భాయి సేవలు చిరస్మరణీయం

**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 03 :** సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల విద్యాధికారి ఉమారాణి కొనియాడారు. శనివారందసావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రాథమికోన్నత పాఠశాల అప్పాజీ పల్లి, కిష్టాపూర్ లలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీమతి ఉమారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సమానత్వం, చైతన్యం సాధ్యమవుతుందని పేర్కొంటూ, సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ జ్ఞానజ్యోతులను వెలిగిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న ఉషయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల వనరుల కేంద్రం సిబ్బంది రాజశేఖర్, సాయి కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ లో త్వరలో మున్సిపల్ ఎన్నికలు

**విలీనమైన ఆరు గ్రామాలు పెరిగిన వార్డుల సభ్యుల సంఖ్య**

**జహీరాబాద్, జనవరి 03( ప్రజా జ్యోతి న్యూస్) :** పట్టణ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి కుంటుపడి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. జహీరాబాద్ మున్సిపాలి టీలో 2019లో ఎన్నికలు జరిగిన ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది. దీంతోపాటు మున్సిపల్ పరిధిలో చుట్టూ ఉన్న గ్రామాలు అల్లిపూర్, పస్తాపూర్, తమ్మడపల్లి, చిన్న హైదరాబాద్, హొతి (కే) గ్రామాలను కలుపుతూ మేజర్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు పెద్ద మున్సి పాలిటీగా ఏర్పడి నిధులు ఎక్కువగా వస్తాయని ఆశపడ్డప్పటికీ నిధులు రాకపోవడమే కాకుండా ఎన్నికలు నిర్వహించకపోవడం ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు లేకపోవడంతో అభి వృద్ధి పడకేసింది. గతంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా ప్రస్తుతం 37 వార్డులుగా ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్ కూడా తయారు చేశారు. ఇందులో 39వేల 352 మంది పురుష ఓటర్లు ఉండగా 39వేల 467 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు సజావుగా జరిగి మున్సిపల్ కౌన్సిలర్ గా, చైర్మన్ గా ఎన్నికైన నాటి నుంచి అభివృద్ధి పనులు సాగుతాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామవాసి యాద గౌడ్, సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**నర్సాపూర్ జనవరి 03 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సమయంలో ఉండే విభేదాలను మర్చిపోయి గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ప్రజా ప్రతినిధులతో కలిసి ముందుకు సాగాలని, ఐక్యత ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమవుతుందని మంతుర్ గ్రామానికి చెందిన, హైదరాబాద్ నివాసి యాదగౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మంతూర్ గ్రామ సర్పంచిగా గెలుపొందిన వెంకటేష్ మరియు వార్డు సభ్యులను శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాద గౌడ్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, వాటిని పక్కనపెట్టి గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మంతుర్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుగానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణ గౌడ్, యాదగౌడ్, లింగం గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ ఎస్సీ హాస్టల్ను సందర్శించిన స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ మెంబర్స్



**సిర్గాపూర్ జనవరి 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ స్టేట్ ను చైల్డ్ ప్రొటెక్షన్ మెంబర్స్ సరిత సందర్శించారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు ఉన్నారు. స్థానిక హాస్టల్లో విద్యార్థుల సమస్యలపై ఆమె విచారణ జరిపారు. హాస్టల్ వార్డెన్ కిషన్ నిర్లక్ష్య వైఖరి, అసభ్యంగా ప్రవర్తించే మాటలపై విద్యార్థులు తెలియజేశారు. ప్రధానంగా ఇక్కడ మరుగుదొడ్లు, లైట్స్ సక్రమంగా లేవని చెప్పారు. ఏదైనా సమస్యలు ఉంటే ఎమ్మార్వో కిరణ్, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ అధికారి చందా శ్రీనివాస్, ఎస్ఐ మహేష్ తెలియజేయాలని సూచించారు.

# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం

- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి3 :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి , మాధవి, పట్లోరి మాధవి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామనికి చెందిన వడ్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# టిపి క్యాలెండర్ ఆవిష్కరణ




**కొల్చారం (ప్రజాజ్యోతి) జనవరి 03 :** మండలంలోని పోతం శెట్టిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిపిటిఎఫ్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి మండల విద్యాధికారి ఉమారాణి, టి పి టి ఎఫ్ స్టేట్ కౌన్సిలర్ సంగయ్య ల చేతులమీదుగా టి పి టి ఎఫ్ క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లల అభివృద్ధికి, సామాజిక స్పృహతో ఉపాధ్యాయు లు పనిచేసి ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సంగయ్య మాట్లాడుతూ న్యాయమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉందని, అందుకె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక నిధులు కేటాయించాలన్నారు. పి ఆర్ సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించి కరువు భత్యం రిలీజ్ చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలన్నా రు.2011 కంటే ముందు నియమించబడ్డ ఉపాధ్యాయులకు టేట్ పరీక్ష రద్దు చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి టిపిటిఎఫ్ సంఘం నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవరత్నం, సునీత, పోచయ్య, ఎల్లేశం, సిద్ధి రాములు, తులసి, శ్రీరాములు ,టి పిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగాగౌడ్, యాదగిరి, దిగంబర్,, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 03:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,ముఖ్య నేతలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ పక్ష ఉపనేతగా హరీష్ రావును నియమించిన సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మాజీ ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్,జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి,కొత్తపేట ఉపసర్పంచ్ సారా చంద్ర శేఖర్ గౌడ్,ఏనుగు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థాయిలో విజయం సాధించడం అభినందనీయమని అన్నారు,రాబోయే మున్సి పల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.త్వరలో నర్సా పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటిస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# సిర్గాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లు లేక రోగులకు ఇక్కట్లు

**డాక్టర్ లు అందుబాటులో ఉండాలని మండల గ్రామ యువత విజ్ఞప్తి**



**సిర్గాపూర్ జనవరి 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు, చుట్టూ ప్రక్కల గ్రామాలకు ఎంతో కీలకమైనది. కానీ ప్రస్తుతం ఆసుపత్రిలో డాక్టర్లు పూర్తిగా అందుబాటులో లేకపోవడం, అత్యవసర రోగులకు సరైన చికిత్స అందకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని యువకులు వాపోయారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల అత్యవర (ఎమర్జెన్సీ) రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. అందుకే గ్రామ యువతగా అధికారులకు కోరేది ఏమిటంటే ఆసుపత్రిలో అన్ని మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి. ప్రతి రోజు 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండాలని, అత్యవసర (ఎమర్జెన్సీ) సేవలు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైన వైద్య సిబ్బంది నియామకం తక్షణమే చేయ్యాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత ఉందన్నారు. సిర్గాపూర్ మండల, మండల పరిధిలోని ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు నర్సాగౌడ్, రాజా గౌడ్, సందీప్ సెట్, కిరణ్ రావు, వసిమ్, యాదగిరి, బిక్షపతి, బాల్రాజ్, ప్రణయ్ తదితరులు ఉన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 03 :** స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.నేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు.మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తుచేశారు. ఎంతోమంది త్యాగదనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్

**మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా.ఎ.ఎ.చంద్రశేఖర్**



**జహీరాబాద్, జనవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ ):** కోహిర్ మండలంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన సర్పంచుల సన్మాన సభలో మాజీ మంత్రివర్యులు డా.ఎ ఏ. చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు అన్ని విధాలుగా అన్ని సంక్షేమా పథకాలను అందరికి అందించే బాధ్యత నేను తీసుకొంటాను ఎవరు అధైర్యపడవద్దు ఎవరికీ బయపడవలసిన అవసరం లేదు ఏ చిన్న సమస్య ఎదురైన నాకు తెలిసిన వెంటనే మీ ముందు ఉంటాను అని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్, నరసింహా రెడ్డి, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు, మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, రాందాస్, మహిళ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, మాజీ ఎంపీపీ షౌకత్, కోహిర్ పట్టణ అధ్యక్షులు శంషీర్, నూతన సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు


**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 03:** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో శివ్వంపేట మండలం దుర్ఘటనల్లో మృతుల కుటుంబాలను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. శివ్వంపేట్ మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన మార్కొంటి నర్సింలు ఇటీవల మృతి చెందగా,వారి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రాధకృష్ణ గౌడ్,దుర్గేశ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంకల్పం గొప్పదైతే సేవలు చిరస్మరణీయం

**ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 03:** సంకల్పం గొప్పదైతే చేసిన సేవలు యావత్తు ప్రపంచం మదిలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మహిళా విద్యాభివృద్ధికి అంకితమైన సావిత్రిబాయి పూలే సేవలు మనిషి మనుగడ ఉన్నంతవరకు నిలిచిపోతాయని వారు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శివంపేట మండలంలోని శంకర్ తండా ప్రాథమిక పాఠశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక మాల,అంగన్వాడీ టీచర్ విజయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సందడి



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 03:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చాకరిమెట్ల గ్రామంలో ఉన్న శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామివారికి అభిషేకం,ప్రత్యేక పూజలు, ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం,ప్రత్యేక పూజలు,హారతి ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించగా,దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ,ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ,ప్రభుశర్మ,దేవిశ్రీ, శ్రీహర్ష,శ్రీ చరణ్,శ్రీ వత్సవా శర్మతో పాటు ఆలయ సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి పంట సాగుపై రైతులకు అవగాహనా కార్యక్రమం.



**కొండాపూర్ ప్రజా జ్యోతి:** రైతు యాజమాన్యం నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెర్పోల్ గ్రామ రైతులకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ కే రాహుల్ విశ్వకర్మ అవగాహన కార్యక్రమం శనివారం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని తెర్పోల్ గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్,శాస్త్రవేత్త కే రాహుల్ విశ్వకర్మ పంటపొలాలను పరిశీలించడం జరిగింది. ఈ యాసంగిలో సాగుతున్న ఉల్లిగడ్డ పంటను క్షేత్రస్థాయిలో రైతులకు యాజమాన్య పద్ధతులు తెలియజేయడం జరిగింది. ఉల్లి పంటకు ముఖ్యమైన కాలం రబీ వేసవి పంటగా జనవరి ఫిబ్రవరి నెలలో నాటుకోవాలి. నీరు నిలవని సారవంతమైన ఇరనెలలో మేరకు నేలలు అధిక సేంద్రియ పదార్థాలు గల ఇసుక నేలలు అనుకూలం. నేలను బాగా దున్ని 4 మీ. పొడవు, 1 మీ. వెడల్పు, 15 సెం.మీ ఎత్తుగల పది నారుమళ్ళు తయారు చేయాలి అని అన్నారు. నారుమడిలో విత్తనాల్ని పలుచగా వరుసలో విత్తుకోవాలి. నారుకుళ్ళు తెగులు సోకకుండా 10 రోజులకు ఒకసారి 3 గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ వీటన్నిటికి కలిపి నారుమడి బాగా తడిసిరా పిచికారీ చేయాలి. నారు మొలకెత్తిన 20 నుండి 25 రోజులకు కార్బోఫ్యురాన్ 3 జి గుళికలు 100 గ్రా. సన్నని ఇసుకలో కలిపి చల్లాలని సూచించారు. ప్రస్తుతం నారుమడి దశలో ఉంది కాబట్టి పై సూచనలు పాటిస్తే మంచి దిగుబడి సాధించవచ్చు అని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు శ్రీకాంత్ రెడ్డి,ఆంజనేయులు ,సాయిబాబా, నవీన్ పుష్పమ్మ,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యంగ్ ప్రొఫెషనల్ 1 ఎస్. శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఉత్తమంగ చదివే విద్యార్థులకు ఆర్థిక సంపద చదువు షటర్ల పంపిణీలో వాడన్ రాజిరెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 3 (ప్రజా జ్యోతి ):** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని ఎస్సి హాస్టల్లో విద్యార్థులకు షటర్లు, మంకీ క్యాప్స్, విద్యా సామాగ్రి వివిధ వస్తువులను శనివారం రాజిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వాడన్ రాజిరెడ్డి మాట్లాడుతూ..... ఉత్తమంగా చదివే విద్యార్థులకు ఆర్థిక సంపద చదివేనని, మంచిగా చదివి తల్లిదండ్రుల, గురువుల కల సహకారం చేసి మానవ జీవితంలో ఉన్నత స్థాయిని సంపాదించుకున్నప్పుడే విద్యార్థుల గౌరవం పెరుగుతుందన్నారు. క్రమశిక్షణతో ఎదగడం నేర్చుకుంటే సమాజమే మనలను గౌరవిస్తుంది అన్నారు. విద్యార్థి దశలో కష్టపడితే భవిష్యత్తులో సుఖపడతామన్నారు. విద్యార్థులు పుస్తక పతన%శీ% చేయాలన్నారు. చదివే జ్ఞానమని ఈ జ్ఞానంతోనే పేదరికం రూపు మార్చవచ్చున్నారు. చదువుతోపాటు సమాజాన్ని కూడా అధ్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది ఆంబోజి, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై జింకల సందడి

**నర్సాపూర్/గుమ్మడిదల జనవరి 03 (ప్రజాజ్యోతి) :** మెదక్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. సాధారణంగా దట్టమైన అటవీ ప్రాంతాల్లో కనిపించే జింకలు, జనసంచారం ఉండే హైవేపై ప్రత్యక్షమై ప్రయాణికులను ఆశ్చర్యానికి గురిచేశాయి. శనివారం గుమ్మడిదల మండలం ప్యారా నగర్, నల్లవల్లి కమాన్ సమీపంలో జింకలు రెండు రోడ్డుపైకి వచ్చి సందడి చేశాయి.

**ఆటో డ్రైవర్ చొరవతో వెలుగులోకి**

గుమ్మడిదల నుండి నర్సాపూర్ వైపు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్, రోడ్డు పక్కన జింకలు స్వేచ్ఛగా మేస్తుండటాన్ని గమనించాడు. ప్రకృతి ఒడిలో ఆ వన్యప్రాణులు ఆహారాన్ని వెతుక్కుంటున్న ఆ అరుదైన దృశ్యాలను తన చరవాణిలో చిత్రీకరించాడు. వాహనాల రద్దీ అధికంగా ఉండే జాతీయ రహదారి పక్కన జింకలు అంత ధైర్యంగా సంచరించడం అందరినీ ఆకట్టుకున్నాయి.



## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు: సీఐ వెంకట్ రెడ్డి

**సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు: కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి**



**సిర్గాపూర్ జనవరి 03(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి సీఐ శనివారం తన కార్యాలయంలో పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని సీఐ వెంకట్ రెడ్డి వ్యాపారులను హెచ్చరించారు. సిర్గాపూర్, కల్హేర్, కంగ్టి మండల కేంద్రంలు, మండల పరిధిలల్లో పలు దుకాణా దారులకు మందస్తుగా హెచ్చరిక చైన మాంజా నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసిన చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. ఎవరికీ హానీ కల గని సాధారణ దారంతో గాలిపటాలను ఎగుర వేసుకోవాలని, అలాకాదని ఎవరైనా చైన మాంజా అమ్మిన విక్రాయిస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధల మధ్య 44వ ఆరాధనోత్సవాలు

**4 రోజులు కొనసాగనున్న ఉత్సవాలు**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 03:** శివ్వంపేట మండల పరిధిలోని గంగాయవల్లిలో కొలువైన ఓ ఫాజిల్‌నగర్ అబూగారి ఆశ్రమ దర్గా ఉత్సవాలు ఈ నెల 4 నుంచి 6 తారీకు వరకు 3 రోజులపాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 44వ సంవత్సరంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు దర్గా ధ్వజారోహణం,గంధలేపనం,5వ రోజు దర్గా ఊరేగింపు,6వ రోజు వేదాంత హెూమాలు నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

## మీ గెలుపు పార్టీ కి బలం ప్రజా సేవలో ముందుండాలి సర్పంచ్ లకు ఘున సన్మానం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 3 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా ఖేడ్ నియోజకవర్గంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను నారాయణఖేడ్ నియోజకవర్గంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలోబి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శాలువాతో ఘనంగ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కంగ్టి మండల కేంద్రం సర్పంచ్ కృష్ణా ముదిరాజ్, ఉపసర్పంచ్ గణపతి, ముర్కున్ జాల్ సర్పంచ్ అనూష లాల్ కుమార్, ఉప సర్పంచ్ విజయ్ రావు పాటిల్. రాసోల్ సర్పంచ్ లక్ష్మి యేసయ్య, ఉపసర్పంచ్ రామారావు. ఎడ్ల రేగడి తాండ సర్పంచ్ బలరాం. చౌకన్ పల్లి సర్పంచ్ సంతోష్ దేశ్ముఖ్. చాప్ట(బి) సర్పంచ్ మారుతి. సిర్గాపూర్ మండలం సర్పంచ్ తండ సర్పంచ్ బాబు నాయక్, సిర్గాపూర్ మండలం సంఘం ఉపసర్పంచ్ సంతోష్ రావు పటేల్. కల్హేర్ మండలం దేవునిపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి. పలువురు నూతనంగా గెలిచిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను మరియు వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ:ఋ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్

**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి3:** కొడిపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సంఘం అధ్యక్షురాలు పూర్ణిమ రాధిక ప్రధాన నిర్వాహకురాలిగా వ్యవహరించి, కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ పథకం ద్వారా చీరలు పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధికి, వారి ఆర్థిక స్వావలంబనకు పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీలు సబిత, రజిత, వివో ఏలు ఏసు లాల్యతో పాటు వివిధ చిన్న సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా ఉపాధ్యాయుల ఘన సన్మానం

**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి3 :** తునికిలోని మత్స్యకార బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మహిళా ఉపాధ్యాయుల సేవలు, అంకితభావాన్ని కొనియాడుతూ వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ టి. హరిబాబు మాట్లాడుతూ, "సావిత్రిబాయి పూలే జీవితం సమానత్వం, మహిళా సాధికారతకు చిరస్థాయిగా నిలిచే ప్రేరణ. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనది. ఉపాధ్యాయులు ఇలాగే అంకితభావంతో విద్యార్థులను ముందుకు నడిపించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సావిత్రిబాయి పూలే విద్యారంగానికి అందించిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. మహిళా ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను, విద్యారంగంలో మహిళా సాధికారత ఎంత అవసరమో తెలిపారు



# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు డ్రైవ్

**ఋ-కొడిపల్లి మండలంలో ప్రత్యేక కార్యక్రమం**

**మండల వ్యవసాయ అధికారిణి జె. స్వప్న**

**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి3:** కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాల అమలులో కీలకమైన 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం కొడిపల్లి మండలంలో ప్రత్యేక నమోదు డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి జె. స్వప్న తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి భూమి కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు కావాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. రైతులు నమోదు కోసం పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు నంబర్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్లను వ్యవసాయ విస్తరణాధికారులకు అందజేయాలని సూచించారు. నమోదు పూర్తైన రైతులకు 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందని తెలిపారు. ఈ సంఖ్య ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాలు పారదర్శకంగా రైతులకు అందనున్నాయని వివరించారు. ముఖ్యంగా రాబోయే 20వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి విడుదల కావాలంటే ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇప్పటికే ధర్మసాగర్, మహమ్మద్ నగర్, కన్నారం,



ముత్రాజెపల్లి గ్రామాలలో నమోదు డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో

05-01-2025 కొడిపల్లి, సలాబత్‌పూర్, 06-01-2025 భుజరంపేట, తిమ్మాపూర్, 07-01-2025 దేవులపల్లి, వెంకటాపూర్, నాగసన్‌పల్లి, 08-01-2025 కంచనపల్లి, అంతరం, రాయిలపూర్, 09-01-2025 వెల్మకన్న, కూకట్లపల్లి, వెంకట్రావుపేట, కుషన్ గడ్డ తండా, జాజి తండా, 10-01-2025 పీర్ల తండా, తునికి గ్రామాలలో నమోదు డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా రైతు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి కోరారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకున్న

**పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్**

**జహీరాబాద్, జనవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ ):** శనివారం దిగ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు సీనియర్ ఉపాధ్యాయులు రామచందర్ భీం వంశీ మిగతా ఉపాధ్యాయ బృందం మహిళ ఉపాధ్యాయులు అందరు కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని విజయ వంతంగా ప్రారంభించారు. తర్వాత విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారికి సంబంధించిన ఉపన్యాసాలను ఇవ్వడం జరిగింది. పాఠశాలలో సీనియర్ ఉపాధ్యా యులు రామచంద్ర భీం వంశీ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఆనాటి సామాజిక విశేషాలను విద్యార్థులకు చక్కగా వివరించడం జరిగింది. అదేవిధంగా సావిత్రి బాయి పూలే యొక్క జీవిత చరిత్రను తెలిసేటట్టు చక్కని పాటను పాడి అందరినీ



అలరించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస సావిత్రిబాయి చేసినటువంటి సేవలను ఉద్యమాలను బాలిక విద్య కోసం స్త్రీ సాధికారత కోసం కుల వివక్షత కోసం ఇలా అనేక విషయాలను విద్యార్థులకు వివరించి వారందరిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎచ్ ఎం శ్రీనివాస్ తో పాటు రామచందర్ భీం, వంశి, మేకల శ్రీనివాస్, ఆనంద్, ముజీబ్, ఇఫ్తార్, సమీనా, మాధవి, కవిత, వసుధ, సునీత, జర్నప్ప విజయలక్ష్మి డాక్టర్ వసంత రాజు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో నిమగ్నమైతే ఎప్పుడైనా గెలుపు మనదే ఈరోజు ఓటమి రేపు గెలుపుకు నాంది కావాలి

**నారాయణఖేడ్ జనవరి 3 (ప్రజా జ్యోతి) :** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమిపాలైన జింక సాయిలు బి ఆర్ ఎస్ నాయకులకు శనివారం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగ గుజ్జుల మచ్చేందర్ మాట్లాడుతూ..... ప్రజా సేవలో నిమగ్నమైతే ఎప్పుడైనా గెలుపు మనదే నాని, ఈరోజు ఓటమి రేపు మన గెలుపుకు నాంది కావాలని అధైర్య పడొద్దన్నారు. రానున్న రోజుల్లో మంచి అవకాశాలు పార్టీ కల్పిస్తుందని ధైర్యాన్ని చెప్పి వారికి నూతన వార్డ్ మెంబర్లకు శాలువాతో ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమం లో కంగ్టి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అర్యనాయక్,నమ్లిమెట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి,నాయకులు సత్తన్న,చిమల్పాడ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బసవరాజు పటేల్, మార్డి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు,మహిళా నాయకురాలు భారతమ్మ,దాసు, బంగార్రాజు,నాందేవ్, సాయికుమార్,ప్రశాంత్, బంగార్రాజు,కేతవత్ రవి నాయక్,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

